keratam.in

కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)

www.digital.keratam.in

శనివారం, 08 జూలై 2023


## సమ్మె విచ్ఛిన్నకర చర్యలు

# మానుకోండి

- సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెండి
- పంచాయతీ కార్మికులకు సిఐటియు విజ్ఞప్తి



4

## కూనంనేని అరెస్టుపై

# పెల్లుబికిన నిరసన

- నల్ల దుస్తులతో కొత్తగూడెంలో నిరసన వెల్లువ
- తెలంగాణకు మోడీ ఏం చేశాడని పర్యటనలు
- తెలంగాణ సమాజం వ్యతిరేకిస్తున్నా నిస్సిగ్గుగా మోడీ పర్యటన
- అరెస్టులు కాదు విభజన హామీలు నెరవేర్చి స్వేచ్ఛగా పర్యటించండి
- భారత సమాజాన్ని నట్టేట ముంచుతున్న కాషాయ సర్కార్ను సాగనంపుతాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా





**శామ్, జూలై07(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం: విభజన చట్టాలను తుంగలో తొక్కి రాజకీయ కక్షతో తెలంగాణకు అడుగడుగునా అన్యాయం చేస్తున్న నరేంద్ర మోడీకి తెలంగాణ గడ్డపై అడుగు పెట్టే నైతిక హక్కు లేదని, గడిచిన తొమ్మిదేళ్ళలో తెలంగాణకు ఏం చశారో చెప్పాలని నిలదీస్తున్న తెలంగాణ సమాజానికి సమాదానం చెప్పి ఇక్కడ పర్యటించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా ప్రశ్నించారు. విభజన హామీలను విస్మరించి మోడీ తెలంగాణ పర్యటిస్తున్న సందర్భంగా వరంగల్ లో సిపిఐ చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, ఇతర నాయకుల అరెస్టును నిరసిస్తూ సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో నల్ల దుస్తులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. రోడ్డుపై బైటాయించి, పోర్లు దండాలు పెడుతూ నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ విభజన చట్టంలోని బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హెూదా వంటి హామీలను నెరవేర్చకుండా కేంద్రం తెలంగాణ పట్ల వివక్షత చూపుతుందన్నారు. సరళీకరణ, ప్రైవేటీకరణ పేరిట ప్రజలపై గుదిబండ మోపుతున్నారని, లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. తెలంగాణకు గుండెకాయలాంటి బొగ్గు నిక్షేపాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తూ సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు పూనుకుంటున్నారని విమర్శించారు. పెట్రోల్ డీజిల్, గ్యాస్ నిత్యావసర వస్తువులు, రైల్వే చార్జీల పెంపు వంటి చర్యలు ఆదానీ అంబానీలను కుబేరులను చేస్తే దేశ ప్రజలను దివాలా తీయించాయన్నారు. మతోన్మాదాన్ని పెంచిపోషిస్తూ ప్రజల మధ్య చిచ్చు రేపుతున్నారని, ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్న బిజెప్తికి తెలంగాణలో స్థానం ఇవ్వబోమన్నారు. తెలంగాణకు ఏ ఒక్క మేలు చేయకుండా తెలంగాణలో మోడీ అడుగు పెడుతున్న జూలై 8న రోజు తెలంగాణ ప్రజలకు చీకటి రోజన్నారు. వరంగల్ అరెస్టు చేసిన రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతోపాటు ఇతర నేతలను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, భూక్య శ్రీనివాస్, యూసుఫ్, ప్రజా సంఘాల నాయకులు భాగ్యలక్ష్మి, షాహీన్, విజయలక్ష్మి, షమీమ్, జ్యోతి, పుట్టి భాగ్యలక్ష్మి, యాకూబ్, లావణ్య, రుక్సానా తదితరులు పాల్గొన్నారు.









శ్రీనివాస కాలనీ వాసుల

## చింత తీర్చేలా..

- డా.జిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొబైల్ హెల్త్ క్యాంప్
- సుమారు 200 మంది వరకు వివిధ రకాల వైద్య సేవలు
- పేద ప్రజలు వద్దకే వెళ్లి వైద్య సేవలు అందించడం హర్షణీయం
- ఈ ప్రాంత ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నా
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కనకాల అనంతరాములు

2




## 13న రాష్ట్ర వ్యాప్త బంద్

- విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ పిలుపు
- ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
- విద్యా రంగానికి సరిపడా నిధులు కేటాయించాలి
- జిల్లాలో మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి
- ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు

3

# శ్రీనివాస కాలనీ వాసుల చింత తీర్చేలా..

## డా.జిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొబైల్ హెల్త్ క్యాంప్



- సుమారు 200 మంది వరకు వివిధ రకాల వైద్య సేవలు
- పేద ప్రజలు వద్దకే వెళ్లి వైద్య సేవలు అందించడం హర్షణీయం
- ఈ ప్రాంత ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నా
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కనకాల అనంతరాములు



**శామ్, జూలై07(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్, డాక్టరఁ జి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు పాల్వంచ ప్రాంతంలో నివసిస్తున్నటువంటి పేద ప్రజలకు, దళితులకు, గిరిజనులకు పూర్తి స్థాయిలో అత్యున్నత వైద్యం అందించాలనే ఉద్దేశంతో పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ ఆధ్వర్యంలో హైదరాబాదు నుండి వచ్చిన కార్పొరేట్ వైద్యుల నేతృత్వంలో మొబైల్ హెల్త్ క్లీనిక్ ద్వారా వివిధ రకాల డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఎక్రే టెక్నీషియన్స్, ఫార్మసిస్టులతో పాల్వంచలో నివసిస్తున్న వారి వద్దకే వెళ్లి హెల్త్ క్యాంపులు నిర్వహించి వారికి అవసరమున్నటువంటి వివిధ రకాల పరీక్షలు చేయించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ క్రమంలో శుక్రవారం పాల్వంచ పట్టణంలోని పేద ప్రజలు గిరిజనులు నివసించే ప్రాంతాలైన శ్రీనివాసకాలనీ, బంజారాకాలనీ, కుంటినాగులగూడెం తదితర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ హెల్త్ క్యాంపుకు ఈ ప్రాంతాలలోని ప్రజలు సుమారు 200 మంది వరకు వచ్చి వివిధ రకాల వైద్య సేవలు పొందడం జరిగింది. ఈ సందర్భంగా హెల్త్ క్యాంపును సందర్శించడానికి విచ్చేసినటువంటి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కనకాల అనంతరాములు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ పట్టణ, మండలాలలో డాక్టర్ గడల శ్రీనివాసరావు మొబైల్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేసి మారుమూల గిరిజన గ్రామాలలో, పేద ప్రజలు నివసించే ప్రాంతాలలో వారి వద్దకే వెళ్లి వైద్య సేవలు అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. డాక్టర్ గడల శ్రీనివాసరావు తమ ప్రాంతానికి ఎటువంటి వైద్య సేవలు అందించడం చాలా అభినందించదగ్గ విషయమని, ఈ ప్రాంతంలో పుట్టినటువంటి తను తాను పుట్టిన గడ్డకు ఎంతో కొంత ఎవరు చేయాలని ఉద్దేశంతో ఇలా హెల్త్ క్యాంపులు పెడుతూ ఈ ప్రాంత పేద ప్రజలకు హైదరాబాదు స్థాయి వైద్యం అందించటం, ఉచితంగా రక్త పరీక్షలు, ఎక్సరే, ఈసీజీ లాంటి పరీక్షలు చేయించి ఉచితంగా ఖరీదైన మందులు అందించడం చాలా హర్షించదగ్గ విషయమని, ఈ హెల్త్ క్యాంప్ కి వచ్చినటువంటి ప్రతి ఒక్కరు వారికి అవసరమైన వైద్య సేవలు పొంది ఎంతో సంతోషంగా వెళు_న్నారని గడల శ్రీనివాసరావు ఇలా ఈ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయటం వలన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తను కూడా ఈ ప్రాంత ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కనగాల అనంత రాములు, ఆలకుంట శోభన్, కడలి సత్యనారాయణ, గండికోట సురేష్, దశ రాజు తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న కార్మికులను గోసపెడుతున్న ప్రభుత్వం

- బకాయి బిల్లులు, వేతనాలు తక్షణమే చెల్లించాలి
- 10 నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలి
- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ

**శామ్, జూలై07(కెరటం ప్రతినిధి)**

ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు నెలల తరబడి బకాయి బిల్లులు, వేతనాలు చెల్లించకుండా, చట్టబద్ద





హక్కులు కల్పించకుండా రాష్ట్ర ప్రభుత్వం గోసపెడుతోందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ, మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి అన్నారు. డిమాండ్ల పరిష్కారంకోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన తెలిపారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాఠశాలల్లో వందలాది మంది విద్యార్థులకు వంటా వార్పు చేస్తున్న మహిళాకార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ. వెయ్యి గౌరవ వేతనం చెల్లిస్తూ చేతులు దులుపుకుంటోందన్నారు, ఈ వేతనాన్ని సైతం నెలల తరబడి చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. శ్రమకు తగిన వేతనం చెల్లించాలని పలుమార్లు ఆందోళనలు చేపట్టినప్పటికి ప్రభుత్వం పెడచెవినపెడుతోందని విమర్శించారు. కోడిగడ్లు, ఆకుకూరలు, పప్పు, నూనెల బకాయి బిల్లులు, ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో మహిళా కార్మికులు అప్పులపాలయ్యారని, వీరికి చెల్లించే గౌరవ వేతనం కూడా సకాలంలో చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అంగన్వాడీ, ఆశా, ఇతర కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచి మధ్యాహ్న భోజన కార్మికుల విషయంలో ప్రభుత్వం వివక్షత ప్రదర్శిస్తోందని ఆరోపించారు. డిమాండ్ల పరిష్కారంకోసం ఈ నెల 10 నుంచి ప్రజాస్వామ్య పద్దతిలో సమ్మె నోటీసు జారీ చేసి నిరవధిక సమ్మెకు పూనుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రావు, ఉప్పుశెట్టి రాహుల్, అన్నవరపు వెంకటేశ్వర్లు, ప్రభావతి, మంగ, శ్రీదేవి, లక్ష్మి, రాధా, ఆకుల పద్మ, కాంత, అరుణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి మొక్కా సంరక్షింపబడాలి

## జడ్పీ సీఈవో మెరుగు విద్యాలత



**శామ్, జూలై07(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండలం నందు నేడు శుక్రవారం సందర్భంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పురస్కరించుకొని మండల ప్రత్యేక అధికారిని, భద్రాద్రి కొత్తగూడెం సీఈవో జడ్పి మెరుగు విద్యాలత పాల్గొని నంద తండా, రామాంజనేయ కాలనీ, వెంకటేశ్వర కాలనీ గ్రామపంచాయతీలలోని నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్క మొక్కా రక్షింపబడాలని, నర్సరీలలో ఎదిగిన మొక్కల షిఫ్టింగ్, గ్రేడింగ్ తక్షణం నిర్వహించాలని, ఇంటింటికి ఆరు మొక్కల పంపిణీ హోమ్‌షెడ్ కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎత్తు ఎదిగిన మొక్కలతో మీమీ గ్రామపంచాయతీలలో రెవెన్యూ, డివైడర్, ఫుట్ పాత్, మల్టీలేయర్‌లో గల గ్యాప్ ఫిల్లింగ్ మొక్కలను నాటుకోవాలన్నారు. అందుకు తక్షణ చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించినారు. పల్లె ప్రకృతి వనం బృహత్ పల్లె ప్రకృతి వనాలలలో గ్యాప్ ఫిల్లింగ్ మొక్కలను తక్షణం నాటి ఈ వర్షాకాలన్ని ఉపయోగించుకోవాలని కోరినారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది కాబట్టి ఫ్రైడే డ్రైడే మంగళవారం డ్రైడే కార్యక్రమాలను తూచా తప్పకుండా పాటిస్తూ వర్షపు నీరు నిల్వ ఉన్నచోట తక్షణం ఆయిల్ బాల్స్ వేయాలని, సైడ్ కాలువలు తక్షణ కూడిక తీసి బ్లీచింగ్ చెల్లించాలని, రోడ్లకు ఇరువైపులా, డ్రైన్స్‌కి రువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని, సాయంత్రం వేళల్లో విధిగా ఫాగింగ్ చేపట్టాలని తద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని తెలిపినారు. వీరి వెంట మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ, ఈజీఎస్ ఈసీ పిల్లి నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు జరుపుల రవికుమార్, అజ్మీర ఇందిరా, బొల్లం వసంత తదితరులు పాల్గొన్నారు.










## జనం మెచ్చిన ప్రజా వైద్యులు

# డా.నాగరాజు

- గ్యాస్ట్రో ఎంట్రాలజీ సేవలు అందుబాటులోకి తేవడం అభినందనీయం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా

**శామ్, జూలై07(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందింస్తూ జనం మెచ్చిన ప్రజా వైద్యుడిగా డాక్టర్ నాగరాజు పేరుతెచ్చుకున్నారని, ఆయన సేవలు మరింత విస్తరించేందుకు ముందుకు రావడం అభినందనీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని నాగరాజు ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఆస్పతి ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. సిపిఐ పక్షాన డాక్టర్ నాగరాజును శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ వైద్య వృత్తి వ్యాపారంగా మారిన ప్రస్తుత పరిస్థితిలో డాక్టర్ నాగరాజు అందుకు భిన్నంగా మధ్యతరగతి వర్గాలకు ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవలందిస్తున్నారని అన్నారు. ఎందరో పేదల ప్రాణాలు కాపాడిన వ్యక్తి నాగరాజు అని అన్నారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ సేవలు స్థాపించి మరింత ప్రజలకు చేరవయ్యేందుకు ముందుకు రావడం, ఇదే వైద్యసేవలో ఆయన కూతురు, అల్లుడిని భాగస్వామ్యం చేస్తూ భద్రాది జిల్లా గిరిజన, గిరిజనేతర పేదలకు వైద్యం అందించేందుకు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. వైద్యసేవలను మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ వైద్యులు, ప్రముఖులు వట్టికొండ సురేష్ బాబు, వై.శ్రీనివాసరెడ్డి, విజయ్ కుమార్, బోయిన విజయకుమార్, అజీజ్, డాక్టర్ రమేష్, ఎం.వి. చౌదరి, తాటిపల్లి శంకర్రావు, మద్దెల శివకుమార్, నర్సింహారావు, రవి, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సబ్జిమండి 101వ సంవత్సర బోనాలు

**హైదరాబాద్, జూలై 07(కెరటం ప్రతినిధి)**

శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ మహంకాళి దేవాలయం నుండి నటరాజ్ నగర్‌లోని నల్లపోచమ్మ దేవాలయం వరకు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు భోనాల మహెూత్సవ ఏర్పాట్ల గురించి పర్యవేక్షించారు. ఇందులో పోలీస్ డిపార్ట్ మెంట్, జీహెచ్ఎంసి, విద్యుత్ శాఖ, వాటర్ వర్క్సుకు చెందిన ఉన్నత అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా కుల్సుంపుర ఎసిపి సతీష్ కుమార్ బీ కుల్సుంపుర సిఐ, అశోక్ కుమార్ బీ టప్పాచబుత్ర, సిఐ, శ్రీనివాస్ తో పాటు కార్వాన్ దర్బార్ మైసమ్మ చైర్మన్, అమర్ సింగ్, బండారి ప్రకాష్, కార్వాన్ కార్పోరేటర్, స్వామి యాదవ్, దత్తాత్రేయ నగర్, కార్పోరేటర్, జాకీర్ హుస్సేన్ గారు, గంగపుత్ర సంఘం అధ్యక్షులు, ఆనందేశి విజయ్ కిశోర్, దేవాలయ కమిటీ అధ్యక్షులు ప్యాటా నంద కిశోర్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కుడుముల రాకేష్, సలహాదారులు గుడబోయిన శివరత్నం, గుడుమని అశోక్ కుమార్, బుర్రా వేణు కుమార్, కట్ట నర్సింగ్ రావు, ఆవుశెట్టి శ్యాం సుందర్, గాండ్ల నిరంజన్ బాబు దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు ఇందులో పాల్గొన్నారు.



## అధిక ఫీజుల నిలువు దోపిడీలో

# ప్రైవేట్ పాఠశాలలు

### పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కాంపాటి పృథ్వి

శామ్, జూలై07(కెరటం ప్రతినిధి)

ప్రయివేట్ పాఠశాలల యజమాన్యాలు అధిక ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడి చేస్తున్న విద్యాశాఖ అధికారులు ఏమీ జరగనట్లు నటిస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పట్టించుకునే నాధుడు లేకుండా పోయాడని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కాంపాటి పృథ్వి అన్నారు. ఇల్లందులో ప్రవేట్ పాఠశాలల ఫీజుల వసూలు శృతి మించిపోయిందని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అనేక రకాలుగా అధిక మొత్తంలో వసూళ్లు చేస్తున్నారన్నారు. ఇల్లందులో పేరు మోసిన ప్రయివేటు పాఠశాలలో ఇప్పటికే అడ్మిషన్లు ఎక్కువై ఒక్కొక్క బెంచ్ కి ఐదుగురు విద్యార్థులను కూర్చోబెడుతున్నారని ఆ పాఠశాలలో అడ్మిషన్లు ఎక్కువ అయ్యాయని న్యూ అడ్మిషన్ తీసుకోవడం లేదంటూనే ప్రారంభంలో జాయిన్ అయినా వారి కంటే పదింతలు ఎక్కువ ఫీజు వసూలు చేస్తున్నారని, ఇదే విషయాన్ని విద్యాశాఖ అధికారులకు దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. తరగతి గదులలో



ఉండవలసిన విద్యార్థుల కంటే ఎక్కువ విద్యార్థులను తీసుకోవడంతో కుక్కి కుక్కి కూర్చోబెడుతున్నారని ఇదేమిటని ప్రశ్నించిన వారికి "నో" అడ్మిషన్ సూత్రాన్ని అమలు చేస్తున్నారని, నర్సరీ,ఎల్కేజీ, యూకేజీ లకు 20 నుండి 30 వేల రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారని, వీటితోపాటు పాఠశాలలోనే యూనిఫామ్,టై, బెల్టు కొనుగోలు చేయాల్సిందేనని పాఠశాల యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నారని వీటిని కూడా అధిక లాభాలకు పిల్లలకు విక్రయిస్తున్నారన్నారు. విద్యాసంస్థల ద్వారా కోట్ల రూపాయలు ఆదాయాన్ని గడిస్తున్న విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాలు నామమాత్రంగానే ఉంటున్నాయి. రేకుల షెడ్ లలో నే తరగతుల నిర్వహణ చేస్తున్నారని, నిబంధనల ప్రకారం ఉండాల్సిన బిల్డింగులు, ప్లేగ్రౌండ్, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం,ఫైర్ సేఫ్టీ,తరగతి గదుల్లో ఫ్యాన్లు ఒక్కటి కూడా సరిగా ఉండకుండానే పాఠశాలలు నడిపిస్తున్నారని, విద్యార్థి సంఘాలు ఇలాంటి సమస్యలను పరిష్కరించవలసిందిగా ఎన్ని ఆందోళనలు, విజ్ఞప్తులు చేసిన అధికారుల్లో చలనం లేదని ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన వారు సైతం స్పందించడం లేదన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఫీజుల దోపిడిని వెంటనే నివారించ కుంటే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలో నిర్వహిస్తామని హెచ్చరించారు.



## కంటి క్యాన్సర్‌తో బాధపడుతున్న

# పిల్లలకు వైద్య సంరక్షణ

**ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌తో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ భాగస్వామ్యం**

హైదరాబాద్, జూలై 07(కెరటం ప్రతినిధి)

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో కంటి క్యాన్సర్‌తో బాధపడుతున్న పిల్లలకు తగిన వైద్య సంరక్షణను అందించడానికి ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్‌వీపీఈఐ) మరియు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్‌లు చేతులు కలిపాయి. ఈ సహకారం ద్వారా రోగులు మరియు సాధారణ ప్రజలలో కంటి క్యాన్సర్ గురించి అవగాహన పెంచడం, కంటి క్యాన్సర్‌తో బాధపడుతున్న పిల్లలకు వైద్య, శస్త్రచికిత్స చికిత్స మద్దతును అందించడం, వారు వేగంగా కోలుకోవడానికి పోషకాహార సప్లిమెంట్లను సరఫరా చేయడం అనే మూడు కీలక భాగాలను పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకుంది. భాగస్వామ్యాన్ని లాంఛనప్రాయం చేసే ప్రక్రియలో భాగమైన అవగాహన ఒప్పందం (ఎమ్ఓయూ) పై ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెడ్, బి.అనిల్ కుమార్, ఎల్.వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, ఎగ్జిక్యూటివ్ చైర్ డాక్టర్ ప్రశాంత్ గార్గ్‌లు సంతకాలు చేశారు. కంటి క్యాన్సర్ అనేది కంటి చుట్టూ ఉన్న కణజాలాలలో లేదా కనురెప్ప లేదా కంటి పొర (మన కళ్లను రక్షించే సన్నని, స్పష్టమైన పొర) వంటి బాహ్య భాగాలలో అభివృద్ధి చెందే వివిధ రకాల క్యాన్సర్ లేదా కణితులు (ట్యూమర్లు)ను సూచిస్తుంది. కంటి క్యాన్సర్ గురించి ప్రజలకు అవగాహన చాలా తక్కువనే చెప్పాలి. క్యాన్సర్ అనేది కళ్లను కూడా ప్రభావితం చేస్తుందని చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు.

## సమ్మె విచ్ఛిన్నకర చర్యలు

# మానుకోండి

- సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెండి
- పంచాయతీ కార్యదర్శులకు సిఐటియు విజ్ఞప్తి

శామ్, జూలై07(కెరటం ప్రతినిధి)

కొందరు పంచాయతీ కార్యదర్శులు మండల జిల్లా అధికారుల ఆదేశాలు అనే పేరుతో పోటీ కార్మికులను తెచ్చి పంచాయతీ కార్మికుల న్యాయమైన సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి కోరుకుంటున్నారని, అటువంటి విచ్ఛిన్నకరు చర్యలు మానుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి విజ్ఞప్తి చేశారు. పంచాయతీ కార్మికుల శ్రమను వారి సేవలను ప్రభుత్వానికి తెలిసే విధంగా వారు సమ్మెలో ఉండటం మూలాన అభివృద్ధికి జరుగుతున్న ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియజేసి పంచాయతీ కార్మికుల డిమాండ్లు పరిష్కారం అయ్యే విధంగా పంచాయతీ కార్యదర్శులు మండల జిల్లా పంచాయతీ అధికారులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు. రెండో రోజు సమ్మెలో సమ్మె విచ్ఛిన్నకర చర్యలకు నిరసనగా చర్ల మండల ఎంపీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్యాలయంలో అధికారులు ఎవరు విధుల్లో లేని కారణంగా వినతి పత్రాన్ని కార్యాలయం తలుపులకు అంటించి నిరసన తెలియజేశారు. పోటీ కార్మికులకు రోజుకు 1000 రూపాయలు వేతనం ఇస్తామని అధికారులు నమ్మబలుకుతున్నారని, రోజుకు 1000 రూపాయలు అంటే నెలకు 30 వేల




రూపాయలు జీతం ఇవ్వటానికి సిద్ధపడుతున్న అధికారులు పంచాయతీ కార్మికులు 19 వేలు వేతనం కోసం అందజేస్తుంటే ఎందుకు పరిష్కారం చేయడం లేదని ప్రశ్నించారు. అమాయకుల్ని రెచ్చగొట్టి పంచాయతీ కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయడం ద్వారా జూనియర్ పంచాయతీ కార్మికులు మండల జిల్లా పంచాయతీ అధికారులు ఏమి సాధిస్తారని సిఐటియు ప్రశ్నించింది. కార్మిక కుటుంబాలు ప్రమాదంలో మరణిస్తే అనాధలవుతు న్నాయని అటువంటి వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. 30 ఏళ్లుగా పని చేస్తున్నటువంటి కార్మికులకి వేతనాలు పెంచడానికి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వానికి ఎందుకు చేతులు రావడం లేదని సిఐటియు ప్రశ్నించింది. సర్పంచులు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే విధంగా సమ్మెకు మద్దతు తెలియజేయాలని సిఐటియు విజ్ఞప్తి చేసింది. పాల్పడితే అందుకు అదే స్థాయిలో ప్రతిఘటన తప్పదని సిఐటియు హెచ్చరించింది. సమస్యల పరిష్కారం కోసం అధికారులు ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని సిఐటియు విజ్ఞప్తి చేసింది. 19 వేల రూపాయలకు వేతనాలు పెంచడం కారోబార్లు బిల్ కలెక్టర్లకు సహాయ కార్యదర్శిగా ప్రమోషన్ ఇవ్వడం మల్టీపర్పస్ విధానం రద్దు చేయడం వంటి ప్రధానమైన సమస్యలను పరిష్కారం చేయాలని అప్పటి వరకు సమ్మె కొనసాగుతుందని సిఐటియు పేర్కొన్నది. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ చర్ల మండల కార్యదర్శి కళ్యాణ్, నాయకులు కల్లూరి నరసింహారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే నిరవధిక సమ్మె

- శ్రమజీవులను ఇబ్బందులు పట్టే చర్యలు మానుకోవాలి
- నిరసన శిభిరంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా
- రెండో రోజుకు చేరిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె

శామ్, జూలై07(కెరటం ప్రతినిధి)

సమస్యలను పలుమార్లు ప్రభుత్వం తీసుకెల్లినా నిర్లక్ష్యం వహించడం వల్లే గ్రామ పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మెకు పూనుకున్నారని, ఇది ముమ్మాటికి ప్రభుత్వ నిర్లక్ష్యమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. కనీస వేతనాలు, పనిభద్రత, చట్టబద్ధ హక్కులు డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మిక సంఘాల జేఏసి ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. విధులను బహిష్కరించిన చుంచుపల్లి, లక్ష్మి దేవిపల్లి మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్మికులు పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన నిరసర శిభిరంలో పాల్గొన్నారు. శిభిరాన్ని సందర్శించిన సాబీర్ పాషా కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం శ్రమజీవులను ఇబ్బందులకు గురిచేసే చర్యలు మానుకోవాలన్నారు. ఏండ్ల తరబడి గ్రామాల్లో ఊడిగం చేయించుకుంటున్న ప్రభుత్వం వారి శ్రమకు తగిన వేతనాలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. కార్మికులకు పనిభద్రత లేకుండా పోతోందని, అధికారులు, కాంట్రాక్టర్లు చెల్లించే అరకొర కూలీతో కాలం వెల్లదీస్తున్నారన్నారు. మల్టిపర్సస్ విధానం ప్రవేశపెట్టి కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. క్రమబద్ధీకరణ విధానాన్ని కొన్ని శాఖలకే పరిమితం చేసి పంచాయతీ కార్మికులను మోసం చేశారన్నారు. గుర్తింపు కార్డులు, పనిభద్రత, కనీస వేతనాలు, ఇన్సూరెన్సు, హెల్త్ కార్డులు, పనిగంటల పరిమితి వంటి కార్మికుల డిమాండ్లు న్యామైనవని వాటిని తక్షణమే పరిష్కరించి సమ్మెను నివారించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గుత్తుల శ్రీనివాస్, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.